ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

ఎదులాపురం, మార్చి27: తెలంగాణ స్టూడెంట్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో ఓసీఎన్ కంప్యూటర్ సహకారంతో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని సొసైటీ అధ్యక్షప్రధాన కార్యదర్శులు బి.రాహుల్, ఇఫ్తార్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలో ఈ నెల 29 నుంచి ఉదయం 8 నుంచి 10 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. వివరాల కోసం 7569536323ను సంప్రదించాలన్నారు.

పోగొట్టుకున్న పర్సు, డబ్బులు అందజేత

ఇంద్రవెల్లి, మార్చి 27 : మండలంలోని ఆంధ్‌గూడకు చెందిన సేళ్కే పూలాబాయి పోగోట్టుకున్న పర్సుతోపాటు డబ్బులను గుర్తించి అప్పగించినట్లు ఎస్ఐ డి సునీల్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం మండలకేంద్రంలో ఆంధ్‌గూడకు చెందిన సేళ్కే పూలాబాయి తన పర్సుతోపాటు రూ.5,500 పోగోట్టుకున్నారు. తమ పోలీస్ సిబ్బంది అఫ్‌సర్, ఆశోక్‌ల సహాయంతో పడిపోయిన పర్సు, డబ్బులను గుర్తించడం జరిగిందన్నారు. దొరికిన పర్సుతో పాటు డబ్బులు అమెకు అందించామన్నారు.

మూగజీవుల దాహం తీర్చుదాం

పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టె

తాంసి(తలమడుగు), మార్చి 27 : వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మూగ జీవాలకు దాహం తీర్చాలని బ్లూ భీమ్ యూత్ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గొంటిముక్కుల ప్రేమేందర్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో నీటి తొట్టెలు ఏర్పాటు చేసి పశువులకు దాహాన్ని తీరుస్తూ ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ మాట్లాడుతూ వేసవికాలంలో దాహం తీర్చడానికి ఇబ్బంది పడడం చూసి పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు నేడు స్పాట్ అడ్మిషన్లు

ఎదులాపురం,మార్చి27: ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 3నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డీఎస్సీడీవో భగత్ సునీత కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు జరుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు కూలద్రువీకరణ, డిగ్రీ మెమో, 2023-24 సంవత్సరం ఆదాయద్రువీకరణ పత్రాలను తీసుకో రావాలన్నారు. వివరాల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్‌ను, కోర్సు కోఆర్డినేటర్ జితేందర్ రెడ్డి 9398784343, 9494149416కు సంప్రదించాలన్నారు.

దిండిగల్‌కు బయలుదేరిన యోగా క్రీడాకారులు

దిండిగల్‌కు వెళ్తున్న యోగా క్రీడాకారులు

ఎదులాపురం,మార్చి27: తమిళనాడులోని దిండిగల్‌లో నిర్వహించే జాతీయస్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ పోటీలకు ఆదిలాబాద్‌కు చెందిన ప్రజ్యోత్, భార్గవ్, పద్మాకర్ ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం తమిళనాడుకు తరలి వెళ్లారు. రైల్వే స్టేషన్‌లో వారికి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ బాధ్యులు, వారి తల్లిదండ్రులు ఘనం గా విడ్కోలు పలికారు. ప్రథమ స్థానంలో నిలిచి పసిడి పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు వెంట తెలంగాణ యోగాసన జట్టు కోచ్ చుక్కబోట్ల చేతన్ ఉన్నారు.

'షీటీం' సేవలపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, మార్చి 27: జిల్లాకేంద్రంలోని తాటి గూడ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను షీటీం సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా షీటీం విధులు, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, చట్టాలు తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన లేదా వాళ్లకు ఇబ్బందులకు గురి చేసిన షీటీంను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు సుశీల, సత్యమోహన్ పాల్గొన్నారు.

బాధితులపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ అర్బన్, మార్చి 27 : తోకల రాజేశ్ ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ జానకీ షర్మిలకు మున్నూరుకాపు ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఏ గంగాధర్, బారె శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సుజయ్, శ్రీహరి, సరిత, పెంట అశోక్, మైస అరవింద్ కుమార్, నర్సయ్య తదితరులున్నారు.

అలరించిన నృత్యాలు

భైంసా, మార్చి 27 : రంగస్థలం దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని మేధా పాఠశాలలో రంగస్థల నృత్య కార్యక్రమాలు అలరించాయి. పాఠశాలలోని పలువురు విద్యార్థినిలు నృత్యాలను ప్రదర్శించారు. పుండలిక్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయినాథ్, అకాడమిక్ డైరెక్టర్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చు

పెంబి, మార్చి 27: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని ఖానాపూర్ సీఐ సైదారావు అన్నారు. పెంబి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో వ్యాపారులు, ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని సూచించారు. ప్రతి వ్యాపారి తమ షాపుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండలంలోని పలు ప్రదేశాల్లో పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

కుంటాల, మార్చి 27 : రైతులు పంట రుణంతో పాటు అందించే రూ.2 లక్షల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ సట్ల గజ్జారాం అన్నారు. ప్యాక్స్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ సీజన్‌లో మక్క కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, విత్తనాలు, ఎరువుల సరఫరాపై చర్చించారు. గతంలో కొందరి సభ్యుల అవిశ్వాస తీర్మాణంతో బల నిరూపణ పరీక్ష తర్వాత జరిగిన ఈ మొదటి జనరల్ బాడీ మీటింగ్‌లో డీసీసీబీ డైరెక్టర్ తుర్పాటి వెంకటేశ్, వైస్ చైర్‌పర్సన్ గుద్దేటి లావణ్య, డైరెక్టర్లు, సెక్రటరీ నాగభూషణ్, సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

సారంగాపూర్, మార్చి 27 : మండలంలోని సిరిపెల్లి చెక్‌పోస్టు వద్ద రూరల్ సీఐ శ్రీనివాస్ బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. నిర్మల్, మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను ముమ్మరంగా పరిశీలించారు. మద్యం, రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లవద్దని సూచించారు. ఇందులో ఎస్ఐ చంద్రమోహన్, పోలీసులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

నార్నూర్‌లో చేపట్టిన డ్రైనేజీ పనులు

నిర్మాణానికి వాడుతున్న ఒర్రె ఇసుక

నార్నూర్,మార్చి 27 : నార్నూర్ మార్కెట్ ప్రధాన రహదారి పక్కన డ్రైనేజీ పనులను సంబంధితశాఖ అధికారుల ఆదేశాలతో సదరు గుత్తేదారుడు బుధవారం ప్రారంభించారు. సోమవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో నార్నూర్‌లో పడకేసిన పారిశు ధ్యం అనే కథనానికి సంబంధితశాఖ అధికారులు స్పందించారు. సదరు గుత్తేదారుడు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించడంతో వ్యాపారస్తులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. కాగా నిర్మాణ పనుల్లో నాణ్యతలేని ఒర్రె ఇసుకను వాడుతుండడంతో గుత్తేదారుడి పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో ఉండి డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత లోపించడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి

ఐదు తెగల ఆదివాసీ సంఘాల నాయకుల డిమాండ్

అమరుల స్తూపం వద్ద నినాదలు చేస్తున్న ఐదు తెగల ఆదివాసీ నాయకులు

ఇంద్రవెల్లి, మార్చి27 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రధాన్, కొలాం, నాయక్‌పోడ్, ఆంధ్, తోటి కులాలను రాజకీయ పరంగా అభివృద్ధి చేయాలని ఐదు తెగల ఆదివాసీ సంఘాల నాయకులు దుర్వ నగేశ్, ఆర్కా ఖమ్ము, టేకం వసంత్‌రావ్, జనగ భీముడు, జళ్కే పాండురంగ్, కుర్సేంగా వెంకటేశ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు తెగల ఆదివాసీ సంఘాల నాయకులు, కుల పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన్, కొలాం, నాయక్‌పోడ్ ఆంధ్, తోటి కులాలకు చెందిన పెద్దలు, నాయకులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. అనంతరం భవిషత్ కార్యచరణతో పాటు పలు అంశాలపై తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత 75 సంవత్సరాల నుంచి ఐదు కులాలకు చెందిన వారు రాజకియంతో పాటు అన్ని రంగాల్లో అన్ని విధాలు అభివృద్ధికి దూరంగానే ఉన్నారని ఆవేదన్యక్తం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 2లక్షలపైన ఓటర్లు ఉన్నారన్నారు. 75సంవత్సరాల నుంచి ఏ రాజకీయ పార్టీ కుడా ప్రధాన్, కొలాం, నాయక్‌పోడ్, ఆంధ్, తోటి కులాలను గుర్తించలేదన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మా కులాలను గుర్తించి రాజకీయాల్లో అవకాశాలు కల్పించి అభివృద్ధి చేయాలన్నారు. లేనియేడల భవిష్యత్‌లో మా యొక్క కార్యచరణను ప్రకటిస్తామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రత్యేక కమిటీలను నియమించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐదు తెగలకు చెందిన నాయకులు సోయం రాందాస్, గేడం భరత్, రమేష్, హనుమంత్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పోలీస్ కవాతు

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 27 : జిల్లాకేంద్రంలోని రణదివేనగర్, బంగారిగూడ కాలనీల్లో బుధవారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రూరల్ సీఐ కె.ఫణిధర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించడానికి ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎస్సీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. మద్యం, డబ్బు, ప్రజలను ఓటర్లను ప్రలోబం చేసే విధంగా ఉండే ఎటువంటి బహుమతులకు, మాదకద్రవ్యాలకు ఆస్కారం లేకుండా చెక్‌పోస్టులను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు లోనవ్వకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎస్సై ముజాహిద్ సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సూరజ్ పాల్గొన్నారు.

టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలి

- 33 జిల్లాలో పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు హరీశ్, గణేశ్

సమావేశంలో మాట్లాడుతూన్న జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్

ఎదులాపురం, మార్చి27 : అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) దరఖాస్తు ఫీజును వెంటనే తగ్గించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎర్రాజి హరీశ్, మడావి గణేశ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని కొమురం భీం భవనంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం ప్రకారం జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షలో అభ్యర్థి ఉత్తీర్ణ సాధిస్తేనే డీఎస్సీ రాయడానికి అర్హులు నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం టెట్ పరీక్ష దరఖాస్తు ఫీజు పెంపుతో పేద, మధ్యతరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందన్నారు. గతంలో ఒక పేపర్‌కు రూ.200, రెండు పేపర్లకు రూ.300 ఫీజు ఉండేదన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత టెట్ పేపర్‌ఒకటికు రూ.1000, రెండు పేపర్లకు రూ.2వేలు పెంచడం సరికాదన్నారు. 33 జిల్లా లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కె.దత్తత్రి, జిల్లా కమిటీ సభ్యులు కె.పూజ, కె.నిఖిత,కె.భాగ్యలక్ష్మీ, నిఖిత తదితరులు ఉన్నారు.

అనుకూల రకాలను ఎంచుకోవాలి

డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ పి.రఘురాంరెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

జగిత్యాల టౌన్, మార్చి 27 : ఉత్తర తెలంగాణ మండల రైతులు పంటలను సాగు చేసే ముందు వాతావరణ అనుకూల రకాలను ఎంచుకోవాలని డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ పీ రఘురాంరెడ్డి తెలిపారు. పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో బుధవారం విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకుడు డాక్టర్ రఘురామిరెడ్డి, విస్తరణ సంచాలకుడు డాక్టర్ సుధారాణితో పాటు అనుబంధ శాఖల అధికారులతో ఉత్తర తెలంగాణ మండల పరిశోధనా విస్తరణ సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. సరైన శాస్త్రీయ, సాంకేతిక యాజమాన్య పద్ధతులను రైతులు పాటించడం వల్ల అనుకున్న దానికంటే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రైతులు ఒక్క వరి పంటపైనే ఆధారపకుండా ఇతర రకాలను కూడా ఎంచుకోవాలని సూచించారు. మార్కెట్‌లో ఎక్కువ అవసరం ఉన్న పంటలపై దృష్టి పెట్టడం వల్ల రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. అలాగే పరిశోధనా స్థానం ద్వారా రైతులు సూచనలు, సలహాలు తీసుకోవడం వల్ల పంట నష్టం జరుగకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అవసరానికి అనుకూలంగా మాత్రమే ఎరువులు, పురుగు మందులను వాడాలని సూచించారు. పురుగు మందులను ఎక్కువ మోతాదులో వాడకుండా పురుగులను గుర్తించి, వాటి నివారణకు సరియైన మందులను మాత్రమే వాడాలని వివరించారు. అనంతరం పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానం సంచాలకుడు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతేడాది జరిగిన పరిశోధనా ఫలితాలను రైతులకు వివరించారు. వరి, చెరుకు, పత్తి, సోయ, శనగ వంటి పంటలపై పరిగిన పరిశోధనలను రైతులకు వివరించారు. గతేడాది వాతావరణ మార్పులు, వర్షాపాతం, ఏ జిల్లాలో ఏ మోతాదులో ఉన్నదో సూచిస్తూ చీడపీడల వ్యాప్తితో ఎంత మోతాదులో పంట నష్టం జరిగిందో తెలిపారు. అనంతరం రైతుల ప్రశ్నలకు వివిధ పంటల్లో ఏర్పడ్డ మార్పులపై ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జీ మంజులత వివరించారు. ఆదిలాబాద్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ విస్తరణకు సంబంధించిన ఫలితాలను రైతులతో చర్చించి, వాటి ఫలితాలను వివరించారు. ఉత్తర తెలంగాణలోని 10 జిల్లాల వ్యవసాయ అధికారులు వారి జిల్లాల్లో ఉన్న పంటలు, ఆ పంటల్లో ఉన్న సమస్యలను, చిరుసంచుల దశలో ఉన్న వివిధ రకాల పంటల రకాల ఫలితాలను ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ సమావేశంలో సుమారు 250 మంది రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, యూనివర్సిటీ ప్రధాన శాస్త్రవేత్తలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సాయన్న, ఎంపీడీవో లక్ష్మణ్

బోథ్, మార్చి 27: మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనులకు ఏపీవో జగ్దేరావు బుధవారం పరిశీలించారు. సొనాల, సాకెర గ్రామాల్లో చేపట్టిన మట్టికట్టల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులు చేస్తున్న చోటును అప్పటికప్పుడే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జాబ్‌కార్డు లున్న కూలీలు పనులకు వచ్చేలా చూడాలన్నారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ శ్యాం, ఎఫ్‌లు ఉన్నారు.

ఇచ్చోడ, మార్చి 27 : మండలంలోని బోరిగామలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం డీఆర్‌డీవో సాయన్న, ఎంపీడీవో లక్ష్మణ్ పరిశీలించారు. పొలం సరిహద్దు కందకాలు పనులు, వివరాలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ పని చేస్తున్న కూలీలకు రోజుకు ఎంత కూలి వస్తుందని ప్రశ్నించగా వారు రూ.270 వస్తుందని తెలిపారు. కూలీలు వందరోజుల పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి వెంట సాంకేతిక సహాయకురాలు సునిత, క్షేత్రసహాయకుడు సుధాకర్ రెడ్డి ఉన్నారు.

కూలి డబ్బులు చెల్లించాలి

ఉట్నూర్, మార్చి 27 : ఉపాధిహామీ కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆదిలాబాద్ జిల్లా నాయకులు జగన్‌సింగ్ అన్నారు. బుధవారం స్థానిక రాంజీగోండ్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. కూలీలకు తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్, టెంట్లు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిడం సాయికుమార్, వినోద్ కుమార్, రేణుక, వనిత, లక్ష్మీబాయి, రుక్మాబాయి, అంజలిలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

డీపీవో శ్రీలతను సన్మానిస్తున్న ఎంపీడీవో శేఖర్ సిబ్బంది

తాంసి(తలమడుగు), మార్చి 27 : మండలంలోని గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని డీపీవో శ్రీలత అన్నారు. బుధవారం తలమడుగు మండలకేంద్రంతోపాటు ఖోడద్ గ్రామంలో డీపీవో ఆకస్మికంగా తనిఖీ చేసి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన డీపీవో శ్రీలతను ఎంపీడీవో శేఖర్ కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డీపీవో శ్రీలత మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోడ్లపై మురుగునీరు పారకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారులకు సూచించారు. ఇక్కడ గ్రామపంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇటుకలు తయారు చేయొద్దు

సిరిచెల్మలో ఇటుక బట్టీని పరిశీలిస్తున్న తహసీల్దార్

ఇచ్చోడ, మార్చి 27 : అనుమతి లేకుండా ఇటుకలు తయారు చేయొద్దని తహసీల్దార్ తుకారాం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సిరిచెల్మలో ఇటుక బట్టీలను సందర్శించారు. ఇటుక బట్టీల సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. గ్రామానికి దూరంగా ఇటుక బట్టీలు నిర్మించాలని సూచించారు. చిన్న పిల్లలను పనిలో ఉంచొద్దన్నారు. అక్రమంగా ఇటుక తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ రామారావ్ ఉన్నారు.

ఎంపల్లి హనుమాన్ ఆలయంలో పూజలు

ఎంపల్లి హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నార్నూర్, మార్చి27: మండలంలోని ఎంపల్లి హనుమాన్ ఆలయం వారోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భజన, కీర్తనలతో ఆధ్యాత్మికత మార్మోగింది. భక్తులను ఉద్దేశించి కుమ్రం దేవ్‌రావు మహారాజ్ హితబోధన చేశారు. అన్నదానం నిర్వహించారు. ఇక్కడ పెం దోర్ అమృత్‌రావుపటేల్, పెందోర్ రాము, పూసం జాంభీరావ్, మోతిరామ్, భక్తులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

లక్కారంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

ఉట్నూర్ రూరల్, మార్చి 27: పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సామాజిక కార్యకర్త అజ్మీర జయచంద్ర అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు మండలంలో ని లక్కారం గ్రామంలోని మసీద్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఖయ్యూం, నాయకులు నిస్సార్, అయా సంఘాల నాయకులు భుజంగరావు, సాజీద్ ఉన్నారు.